నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం 03 డిసెంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు



# రెండో రోజు ఘనంగా కార్తీక మాస లక్ష దీపోత్సవాలు





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు వైసీపీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా వీఆర్సీ మైదానానికి చేరుకున్నహావేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన యాజశాలలో రుద్ర హెూమం నిర్వహించారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి 108 మంది దంపతులచే పంచ బిల్వార్చన కార్యక్రమం పూర్తి చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ కుబేర హెూమం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ కార్యక్రమాలకు అతిథులుగా విచ్చేసిన వెంకటగిరి రాజ వంశీకులు సర్వజ్ఞ కుమార యాచేంద్ర , గూడూరు ఎమ్మెల్యే వర ప్రసాద్ విచ్చేశారు. వీరిని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేద మంత్రోచ్ఛారణలతో వీఆర్‌సీ మైదానం అంతా మార్మోగిపోయింది. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెలరేగిపోతున్న మైనింగ్ మాఫియా అధికారులు

**- కలెక్టర్, ఎస్పీలకు మాజీ మంత్రి సోమిరెడ్డి ఫిర్యాదు**





**పొదలకూరు,మేజర్ న్యూస్ :** పొదలకూరు మండలంలోని తాటిపర్తి పరిధిలో మైనింగ్ మాఫియా చెలరేగిపోతుందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. తాటిపర్తి పరిధిలో రుస్తుం, భారత్ మైన్స్ లో భారీగా తెల్ల రాయి అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపించారు. దీనిపై అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ మాఫియా పై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఆధారాలతో సహా చూపించిన స్పందించకపోవడం శోచనీయం అన్నారు. మైనింగ్ మాఫియా పై మా పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు.

# కార్తీక మాస లక్ష దీపోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

**పవిత్ర పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎంపీ ఆదాల**





**నెల్లూరు,మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వీఆర్సీ క్రీడామైదానంలో వీపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, జిల్లా వైఎస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీలో స్థానిక టిటిడి సలహా మండలి చైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం పవిత్ర కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో కలసి పాల్గొన్నారు. కార్తీక మాస లక్ష దీపోత్సవం సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పవిత్ర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబినా, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శివ సునీల్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, సన్నపరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఉడత మురళి యాదవ్, కొండేటి శివారెడ్డి, సిహెచ్ సూరిబాబు, వై శ్రీనివాసులు రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య తదితరులు హాజరయ్యారు.

# తుఫాను ఎదుర్కొనేందుకు సంసిద్ధం



- జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తం...
- రేపు, ఎల్లుండి భారీ వర్షాలతో పాటు గాలులు...
- సోమవారం విద్యా సంస్థలకు శెలవు.....
- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్..

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ ) :** ఈనెల 3,4,5 తేదీల్లో భారత వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో, జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగాన్ని

మిగతా 2లో

# సక్రమమా...అక్రమమా కౌన్సిలర్లే చెప్పాలి



**వెంకటగిరి మేజర్ న్యూస్** వెంకటగిరి పట్టణంలోని 10వ వార్డు మనులాలపేట నందు శనివారం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం తరపున ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుంటూ కరపత్రాలను అందించారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా సమీపంలో నేదురుమల్లికి ఒక ప్రయివేట్ లే అవుట్ కనిపించడంతో దాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మున్సిపల్ సమావేశంలో అక్రమ లే అవుట్ల గురించి జరిగిన క్రమబద్ధీకరణ చర్చపై నేదురుమల్లి స్పందిస్తూ, పట్టణంలో వేస్తున్న ప్రయివేట్ లే అవుట్లు అక్రమా లేదా సక్రమమా అనేది ఆయా వార్డుల కౌన్సిలర్లకి తెలియని విషయం కాదని రాంకుమార్ రెడ్డి అన్నారు. వాళ్ళ వాళ్ళ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లకి తెలియకుండా ఎలాంటి పనులు జరగవని ఆయన అన్నారు. అదే విధంగా పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న లే అవుట్లు అక్రమమా లేదా సక్రమమా అనే విషయం స్థానిక కౌన్సిలర్లకి తెలుసని సాక్షాత్తూ నియోజకవర్గ సమన్వయకర్తకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. అనుమతులు లేని లే అవుట్లలో ప్లాట్లు కొంటె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని నేదురుమల్లి పేర్కొన్నారు.

# వికలాంగులు వెనుకబాటుకు గురికాకుండా చూడాలి

## మెజిస్ట్రేట్ భరత్ కమల్



**కోట మేజర్ న్యూస్** వికలాంగులు వెనుకబాటు తనానికి గురికాకుండా చూడాలని మండల మెజిస్ట్రేట్ సిహెచ్ భరత్ కమల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భవిత కేంద్రం నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తి భరత్ కమల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీ ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. వికలాంగులకు సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసుకునేలా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారనీ తెలియజేశారు. స్థిరమైన సమాజం కోసం అందరినీ కలుపుకొని వైకల్యం ఉన్న వ్యక్తులలో నాయకత్వం, భాగస్వామ్యం పెంపొందించడం కొరకు వికలాంగుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య ,ఎంపీడీవో భవాని, ఐ ఈ ఆర్ టి లు కనిష్క, పల్లవి దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుఫాన్‌పై గంపెడాశలు పెట్టుకున్న ఆత్మకూరు రైతాంగం

## సోమశిలజలాశయంకు నీరు చేరాలని ఆకాంక్షలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో వర్షాభావంతో రైతులు విలవిలలాడుతుండడం, ఎటుచూసినా సాగుకునోచుకోని పొలాలు దర్శనమిస్తుండడం, వరినార్లు పోసుకోవాలన్నా నీరులేకపోవడంతో రైతాంగం ఇప్పటి వరకు ఆకాశంవైపు ఎదురుచూసి నిరాశచెంది తాజాగా సంభవించనున్న తుఫాన్‌పై గంపెడాశలు పెట్టుకున్నారు. సాధారణంగా తుఫాన్ అనగానే అందరూ ఆందోళనకు గురవుతుంటారు. కానీ వర్షాభావంతో నిరసపడి ఉన్న ఆత్మకూరు ప్రాంత రైతాంగం మాత్రం తుఫాన్ బలంగా రావాలి, ఆ ప్రభావంతోనైనా ఈనియోజకవర్గంలోని సోమశిల జలాశయానికి, చెరువులకు నీరు చేరాలని భావిస్తూ ఆమేరకు ప్రార్థిస్తున్నారు. ఇటీవల భారీ వర్షాలు అన్నా స్వల్పంగానే కురవగా తాజాగా నాలుగు రోజుల నుండి ఓ మోస్తరు వర్షం కురుస్తున్నా అటు సోమశిల జలాశయానికి కానీ, ఇటు చెరువులకు కానీ ఏమాత్రం నీరు చేరలేదు. అడపాదడపా కురిసిన ఓమోస్తరు వర్షాలు మాత్రం మెట్టప్రాంతంలో పొగాకు సాగుచేసే రైతులు హర్షించి నాట్లు ముమ్మరం చేశారు. రెండు,మూడేళ్ళ క్రితం వర్షాలు అధికంగా కురవడం, పైతట్టు ప్రాంతాల్లో వర్షం అధికంగా కురుస్తూ వరదనీరు అధికంగా సోమశిల జలాశయానికి రావడం, నీరు అధికమై లక్షలాది క్యూసెక్కుల నీటిని సముద్రానికి పెన్నానదిద్వారా విడుదల చేయడం, పెన్నానదీపరీవాహక ప్రాంతాలు జలమయం కావడం, పంటలు నీటమునిగి రైతులు నష్టపోవడం జరిగింది. గత ఏడాది ఓమోస్తరు వర్షం కురవడం, పైతట్టు ప్రాంతాలనుండి వరదనీరు జలాశయానికి ఓమోస్తరుగా రావడంతో ఒక పంటను రైతులు పండించుకున్నారు. ఈదపా పరిస్థితి ఇప్పటివరకు చూస్తుంటే వర్షం పూర్తిగా ఎండగట్టింది. నాలుగురోజులుగా స్వల్పంగా వర్షం కురుస్తున్నా చెరువులకు నీరుచేరే పరిస్థితి లేదు. సోమశిల జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 78టిఎంసిలుగా కాగా గత ఏడాది నవంబరునెలలో 68.49టిఎంసిల నీరు నిల్వ ఉండగా అప్పట్లో 9400క్యూసెక్కుల వంతున నీరు పైతట్టుప్రాంతాలనుండి వచ్చి చేరుతుండేది. 4200క్యూసెక్కులనీరు విడుదలవుతుండేది. ఈనవంబరులో కేవలం 29.734టిఎంసిలనీరు మాత్రమే నిల్వ ఉండగా పైతట్టు ప్రాంతాలనుండి కేవలం 247క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా లీకేజిలుగా 25క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. . గత నవంబరునెలలో సగటు వర్షపాతం 215మి.మీగా నమోదు ఈదపా నవంబరు దాటినా కనీసం గత ఏడాది వర్షపాతంలో ఐదవవంతుకూడా కురవలేదు. పైతట్టుప్రాంతాలనుండి కేవలం సాధారణంగా రైతులు ఏడాదిలో తొలికారు, రెండవ కారు పంటలు సాగు అంటుంటారు. తొలికారుపంట అనేది ఖరీఫ్‌సీజన్ అని, ప్రతిఏటా జూన్‌నుండి అక్టోబర్ 31వరకు ఖరీఫ్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇక రెండవ కారుపంట అనేది అక్టోబర్‌నుండి మార్చి31వరకు పరిగణిస్తారు. ఈదపా ఖరీఫ్‌సీజన్‌లో ఆత్మకూరు నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు సాగుచేయలేదు. కాగా రబీసీజన్ ప్రారంభమై 40రోజులైంది. సోమశిల జలాశయంలో నీరు స్వల్పంగా ఉన్నందున డెల్టాకు, తమిళనాడుకు, కండలేరుకు, ఉత్తర,దక్షిణ కాలువలద్వారా చెరువులకు ఏమేరకు నీటిని విడుదలచేస్తారో, రబీసీజన్‌లో పంటలు సాగుచేసుకొని పండించుకోగలమా అనే బెంగ రైతులకు వెంటాడుతోంది. ఆత్మకూరు మండలంలోనే వరి 10వేల ఎకరాల్లో, పొగాకు, మినుము 3వేల ఎకరాల్లో సాగుచేయాల్సి ఉంది. ఇప్పటి వరకు పొగాకునార్లు మాత్రం పోసిన రైతులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నాట్లు ముమ్మరం చేశారు. ఇక వరిసాగుచేసే రైతులు అటు ఆకాశంవైపు, ఇటు సోమశిల జలాశయం వైపు ఎదురుచూస్తుండగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావారణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో ఈతుఫాన్‌తోనైనా సోమశిల జలాశయానికి ఓమోస్తరు నీరుచేరాలంటూ ఆశతో ఎదురు చూస్తున్నారు. మరి ఏమేరకు నీరు చేరనున్నాయో చూడాల్సి ఉంది.

# మిచాంగ్ తుఫాన్ కారణంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలకు 24X7 అందుబాటులో ఉండేలా ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ ను ఏర్పాటు చేశామని ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె .తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వర్షం కురవనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అన్ని విధాల సహాయక చర్యలు సిద్ధంగా ఉండాలని, ముమ్మరంగా విజబుల్ పోలీసింగ్ చేయాలన్నారు.పోలీసు అధికారులు తీర ప్రాంత గ్రామాలలో పర్యటిస్తూ, పరిస్థితులను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.రెవెన్యూ, మున్సిపల్/గ్రామ పంచాయతీ అధికారుల సమన్వయం చేసుకుంటూ, ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు మరియు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.గాలుల కారణంగా ప్రజలకు, ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలి. రోడ్లపై విరిగిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో సహాయక చర్యల కొరకు పోలీసు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు.తీరప్రాంత మండలాల అధికారులు, పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వుంటూ,అందుబాటులో వుండాలి.

# తుఫాను ఎదుర్కునేందుకు సంసిద్ధం

అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. ఐఎండి రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ, ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉంటుందని, 3వ తేదీ మధ్యాహ్నం నుండి వర్షంతో పాటు గాలి కూడా వీసే అవకాశం వుందని, 4వ తేదీ సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం వుందని ఒడ్ ఎలర్ట్ ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా రెవెన్యు, విద్యుత్, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, పౌర సరఫరాలు, తదితర లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1077 కాల్ సెంటర్ 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, అలాగే క్షేత్రస్థాయిలో తుఫాన్ ఎదుర్కు నేందుకు అన్నీ శాఖల సిబ్బందిని సమాయత్తం చేయడంతో పాటు డివిజన్ కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తుఫాన్ కు ముందు, తుఫాన్ కు తరువాత తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సముద్ర తీర ప్రాంతాల జిల్లా కల్లెక్టర్లకు స్పష్టమైన సూచనలు, ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి రెడ్ అలెర్ట్ ప్రకటించినందున సోమవారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు ఇవ్వడమైందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు చేపల వేటకు వెళ్ళకుండా సముద్ర తీర ప్రాంత మత్స్యకారులను మరియు పెన్నా నది పరీవాహక ప్రాంతంలో వుండే మత్స్యకారులను అప్రమత్తం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 3 నుండి 5 వ తేదీ వరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రభుత్వ సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, ఎవరు కూడా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిత్యావసర సరుకులు అవసరమైన మేరకు సిద్ధం చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వున్న రెండు ప్రధాన జలాశయాలు సోమశిల ప్రాజెక్టు తెలుగుగంగ రిజర్వాయర్లు ఇంకా ఎక్కువ ఇన్ ఫ్లో తీసుకునే సామర్థ్యం వుందని తెలుపుతూ, అయినప్పటికినీ అప్రమత్తంగా ఉండేలా సంబంధిత ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపేలా ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనరేటర్లను, డీజిల్ ను అవసరం మేరకు సిద్దంగా ఉంచుకునేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాబోవు మూడు రోజులలో అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## మిచౌంగ్ తూపాన్ పై ప్రజలు అప్రమత్తం గా ఉండాలి..... తాహశిల్దార్ రమేష్ బాబు



**దక్కిలి మేజర్ న్యూస్..** బంగాళాఖాతం లో ఏర్పడిన మిచౌంగ్ తుపాన్ అతిభారీ తుపాన్ గా మారడం తో దక్కిలి మండల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలిని,జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దక్కిలి తాహిసీల్దార్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ నూ శనివారం నుండి ఆరోతేది అనగా బుధవారం వరకు నిరంతరం సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు, రైతులు, విద్యార్థులు,పశువులు, జీవాలు పెంపకం దార్లు భారీ వర్షాలుతో వరదలు వచ్చే అవకాశం ఉన్నందువలన జాగ్రత్త గా ఉండాలని, ప్రాణ, ధన, ఆస్థి నష్టం జరగకుండా ముందుస్తూగా కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని,రెవిన్యూ పోలీస్,విద్యుత్, వైద్య, పంచాయతీ, ఇరిగేషన్,త్రాగునీరు తదితర శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తాహిసిల్దార్ రమేష్ బాబు ఆదేశించారు.

సూర్య
ఆదివారం 03 డిసెంబర్2023

## రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పునః ప్రారంభం

### - ధన్యవాదాలు -డాక్టర్ మయూరి



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా ఒకటవ పట్టణం రెండవ పట్టణానికి అనుసంధానం చేసిన రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఎట్టకేలకు పునఃప్రారంభం చేశారు. 2019వ సంవత్సరం లో కరోనా కారణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మూసి వేయడం జరిగింది. అయితే ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పునః ప్రారంభించడానికి డిఆర్యుసిసి సభ్యుడు మయూరి శ్యామ్ యాధవ్ విశేష కృషి చేశారు. గత నెల 8వ తారీఖున విజయవాడలో జరిగిన డిఆర్యుసిసి సమావేశంలో లిఖిత పూర్వకంగా గూడూరు పట్టణ ప్రజల సమస్యను డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఆనంద పటేల్ కి తెలిపారు. దీనికి స్పందించిన ఆయన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఇటీవల పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ డిఆర్ఎంకు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కు, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కు, గూడూరు స్టేషన్ సూపర్నెంట్ పివి రావు కు, గూడూరు రైల్వే స్టేషన్ చీఫ్ కమర్షియల్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వరరావుకు, మరియు రైల్వే ఆఫీసర్స్ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గూడూరు రెండు పట్టణాలను కలిపే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభించడంలో కృషి చేసిన డిఆర్యుసిసి సభ్యుడు మయూరికి పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియచేస్తున్నారు.

## గృహప్రవేశానికి హాజరైన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ సాయిబాబా గుడి దగ్గర వడ్డే శ్రీనివాసులు నాయుడు మరి వారి దంపతుల ఆహ్వానం మేరకు శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి వారి గృహప్రవేశానికి హాజరయ్యారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి కొద్ది నిమిషాలు వారితో మాట్లాడారు.

## అమరావతి పాఠశాలలో

## ఘనంగా కార్తీక మాస వనభోజనాలు..



**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలోని అమరావతి పాఠశాలలో ఘనంగా కార్తీకమాస (సహపంక్తి) వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు...లింగాకృతి లో దీపాలను వెలిగించారు. అనంతరం శివునికి పూజలు నిర్వహించిన అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. పాఠశాల ఆవరణం అంతా శివనామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు.... అయ్యప్ప స్వాములకి ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ ఈ సహపంక్తి (వనభోజనాలు ) భోజనాల వల్ల విద్యార్థులలో ఆద్యాత్మిక చింతనతో పాటు పరస్పర సహకారం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టారు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మూడో వార్డు ఇంచార్జ్ మండల కృష్ణారావు నాలుగో వార్డ్ ఇంచార్జ్ పొనుగోటి అనురాధ ఐదో వార్డ్ ఇంచార్జ్ జనిగిర్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటిగా మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 5వ వార్డులు ప్రజలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతాన్ని పలికారు. ప్రతి గృహానికి వెళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కావలి పాతూరులో పుట్టి పెరిగాను, పాతూరు నాకు జన్మనిచ్చిన స్థలము జనిగర్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఇంత గొప్ప అశేష ప్రజల మధ్య ఇంత ఆదరణ ఉంది అంటే నా గెలుపు ఇక్కడ నుంచే ప్రారంభమవుతుందని, ఇక్కడ నేను రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన తెలిపారు. అంతేకాకుండా పాత ఊరికి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, ఇంకా మిగిలి ఉన్నాయి శంకుస్థాపన చేసి ఉన్నాయని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంటపాలెం లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి ఘన స్వాగతం.



### అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం.

**ముత్తుకూరు ,డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)** పంటపాలెం గ్రామానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి నాయకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు అధ్యక్షతన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిగినాయి. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మారు సుధాకర్ రెడ్డి అనుచరులు చేపట్టిన కొన్ని అభివృద్ధి పనులకు మంత్రి కాకాణి ప్రారంభోత్సవాలు చేశారు. అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దళితవాడ ,అరుంధతీయ వాడలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 20 లక్షల రూపాయలు నిర్మించిన డ్రైనేజీ కాలవను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, గ్రామపంచాయతీ నిధులు కలిపి 40 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ను ప్రారంభించడం జరిగింది. మనబడి నాడు నేడు పదకం ద్వారా మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు 16 లక్షల 50000 రూపాయలు, ప్రహరీ గోడ నిర్మాణానికి ఏడు లక్షలు 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయగా ఈ పనులు కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి ,జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, గ్రామ సచివాలయం డిడిఓ రావుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం ,గ్రామ సచివాలయం కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్ గా సన్నిబోయిన నారాయణ.



కావలి మేజన్ న్యూస్: పట్టణంలోఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్ గా కావలిపట్టణాన్ని చెందిన సన్నిబోయిన నారాయణ బాధ్యతలు తీసుకోవడం జరిగిందని శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు ,అక్రమాలపై న్యాయం కావాలని కోరుకునే బాధితులు ఫిర్యాదు చేస్తే ఉన్నతాఅధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని నారాయణ తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో నేను కూడా బాధ్యతగా శక్తికిమేర పనిచేస్తానని తెలిపారు. నన్ను నియమించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనను శాలవులతో సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుర్రా సూర్యనారాయణ యాదవ్, నెల్లూరు జిల్లా హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ బొద్దికూరి పిచ్చయ్య , తదితరులు పాల్గొన్నారు.

## 42వ జ్యోతి పూజోత్సవం డిసెంబర్ 8 వ తేది జలదంకి వెంకట కృష్ణారెడ్డి





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలో డిసెంబర్ 8వ తేదీ సాయంత్రం అయ్యప్ప స్వామి 42వ కర్పూర జ్యోతి పూజోత్సవం నిర్వహించనున్నట్లు భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి . ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీన అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన అయ్యప్ప స్వామి సేవా సంఘం వారు నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద కర్పూర జ్యోతి పూజోత్సవం ఏర్పాట్లను ముమ్మరం చేశారు.మిచాంగ్ తుఫాను ప్రభావం కారణంగా కర్పూర జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని 8వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు. కర్పూర జ్యోతి పూజోత్సవం అనంతరం 9వ తేదీన అన్నదాన కార్యక్రమం జరుగుతోందని వారు తెలిపారు. పట్టణ ప్రజలు,అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 8 వ తేదీ జరగనున్న అయ్యప్ప స్వామి కర్పూర జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాలూరు మురళిగోపాల్ రెడ్డి ని పరామర్శించిన ఎన్డీసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న పాలూరు మురళిగోపాల్ రెడ్డి ని శనివారం నాయుడుపేటలోని ఆయన నివాసంలో ఎన్డీసీసీబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి దంపతులు పరామర్శించారు.అనంతరం ఆయన మురళి గోపాల్ రెడ్డి కుమారుడైన రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథ రామిరెడ్డి తో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సహకారంతో సిఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి మురళి గోపాల్ రెడ్డి ఆరోగ్య సమస్యను తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పాలూరు హరిరెడ్డి,రాజా గౌడ్,దొంతాల రాజశేఖర్ రెడ్డి,కుంపటి శ్రీను,తిరుమల,సుదీర్ లు ఉన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాలేపాటి



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం శనివారం రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హాఫీజ్, 10వ వార్డ్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్, రామారావు, ఆత్మకూరు అవినాష్, పాండురంగారావు, రామచంద్ర, పార్థసారథి తదితరులు ఉన్నారు.

## నేడు,రేపు బీ అలర్ట్ భారీవర్షం ,గాలులు వీచే అవకాశం తహసిల్దార్





### అధికారులు అప్రమత్తం

### ఎం.ఆర్.ఓ సారధ్యం లో జాగ్రత్తలు పునరావాస కేంద్రాలు సిద్ధం

**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట లో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు, బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి మరో 48 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటం తో అధికారులంతా అపరమత్తంగా ఉన్నారు, చెన్నై కి మచిలీపట్నం కు మధ్య తుఫాను రేపు గాని ,ఎల్లుండి కానీ తీరం దాటే అవకాశం ఉండటం తో రెండురోజుల పాటు బారి వర్షం తో పాటుగా వేగంగా ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉండటం తో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎం ఆర్ ఓ రవికుమార్ సారధ్యం లో అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా ఏర్పాట్లు చేయడం జరిగింది, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కూడా నియోజకవర్గం కేంద్రం లో అందుబాటులో ఉంటూ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాలను తెలుసుకుంటూ అధికారులకు కావలసిన సహకారాన్ని అందజేస్తున్నారు

## దొరవారి సత్రం పోలీస్ స్టేషన్ ను ఎస్పీ తనిఖీ...



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ లో తిరుపతిజిల్లా ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి శనివారం తనిఖీనిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు.జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు చర్యలుచేపట్టాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలునడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలనిసూచించారు.భద్రతా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలనిజిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలియచేశారు. రానున్న ఎన్నికల నేపధ్యంలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం ద్వారా మరింత పటిష్టమైన భద్రతా ఏర్పాటు చర్యలను చేపట్టడం జరుగుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ లో ఉన్న కేసుల ధర్యాప్తు వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన ఆయన, కేసుల పురోగతిపై సిఐ సోమయ్య ని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి ఎస్ఐ తిరుమలరావు మరియు సిబ్బంది పాల్గోన్నారు

## మిచాంగ్ తుఫాన్ హెచ్చరికతో అప్రమత్తమైన అధికారులు

**కోట మేజర్ న్యూస్** వాతావరణ శాఖ మిచాంగ తుఫాన్ హెచ్చరికతో మండలంలోని వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సైక్లోన్ జోనల్ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్ సమీక్ష, సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మిఛాంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిచాంగ్ తుఫాను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా ఇరిగేషన్ అధికారులు ఎగువ నుండి స్వర్ణముఖి, మామిడి కాలువ జలాశయాలపై ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ పూర్తి పర్యవేక్షణలో ఉండాలన్నారు. మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. వేటకు వెళ్ళిన వారు తిరిగి స్వగృహాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ అధికారులు లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టి ముంపునకు గురయ్యే గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు నిత్యావసరాలు



ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచుకునేలా చూడాలని ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో భవాని, ఎస్సై పుల్లారావు, రెవెన్యూ, శిశు సంక్షేమ,ఇరిగేషన్ ,వ్యవసాయ, విద్యుత్, అగ్నిమాపక, విద్యాశాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించి,ప్రమాదాలను నివారించాలి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మీచంగా తుఫాన్ ప్రభావంతో వర్షాలు గాలులు,వల్ల రైతులకు సంబంధించిన కొందరి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయని,స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయని,సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయని,స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకూడదాన్నారు. ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదన్నారు.విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.అలాగే ఇళ్లకు సంబందించిన సర్వీస్ వైర్లు,వాటితో వెలాడే ఇనుప తీగలను,కరెంట్ స్తంభాలను,ఇనుప స్తంభాలను,లైన్స్ మీద చెట్టు కొమ్మలను ముట్టుకొనే ప్రయత్నం చేయకూడదని తెలిపారు.ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు, వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకూడదాన్నారు. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం



ఉన్నందువల్ల విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైనయిన్స్పెక్టర్,లైన్ మాన్, సబ్ స్టేషన్స్,ఏ ఇ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. లేక 1912 కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

# సర్పంచ్ ఆలపాక ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు మంత్రికాకాణి ప్రారంభోత్సవాలు.

### ఘన స్వాగతం పలికిన సర్పంచ్ ఆలపాక అనుచరులు.



**ముత్తుకూరు, డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)** పంటపాలెం గ్రామ సర్పంచ్ అలపాక శ్రీనివాసులు నేతృత్వంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ నేపద్యంలో నవరత్నాలు అందరికీ ఇల్లు పథకం ద్వారా నిర్మించిన పక్కా గృహాలను కోడెలమిట్ట గిరిజన సంఘంలో ప్రారంభం చేశారు. అదేవిధంగా ఆయిల్ ఉత్పత్తి కర్మాగారం సిఎస్ఆర్ నిధులు 9 లక్షల రూపాయలతో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రహరీ గోడ నిర్మాణం చేయగా ఈ పనులు ప్రారంభించి దాంతోపాటు బలిజ పాలెం ,కోళ్ళమిట్ట గ్రామాలకు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత త్రాగునీరు సరఫరా పథకం కింద జల్ జీవన్ మిషన్ నిధులు 907. 70 లక్షలతో నిర్మాణం కానున్న పనులకు మంత్రి భూమి పూజ చేశారు. తదుపరి నుడా నిధులు 40 లక్షల రూపాయలతో పంచాంగుల కండ్రిక వద్ద నిర్మించిన డ్రైనేజీ కాలవను, గ్రామపంచాయతీ సాధారణ నిధులు 20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ కాలువను, అదే విధంగా మంగళ గుంట మిక్స్ కాలనీలో జి జి ఎం పి నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన డ్రైనేజీ కాలవను మంత్రి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేసిన నాయకులను మంత్రి అభినందించినారు. అనంతరం మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడారు. పంటపాలెం గ్రామ అభివృద్ధి చాలా జరిగిందన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా కురుస్తున్నాయని రైతులంతా సంతోషంగా ఉండగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం కుమిలిపోతున్నారని మంత్రి విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి సహించలేక టిడిపి నాయకులు విమర్శలు చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మంత్రి కాకాణి ఘాటైన విమర్శలు చేశారు. సైదాపురం ఉద్యమంలో డబ్బులు తీసుకున్న ఆయన సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో 25 వేల ఓట్లు మెజార్టీ వస్తుందని సోమిరెడ్డి చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని చివరకు ఆ ఓట్లే వస్తాయని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్టావిష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సచివాలయం డిడిఓ రావుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తిన్నెల పూడి బ్రహ్మానందం, రైతు నాయకులు మూగ బాలస్వామి, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మిచౌంగ్.

**- ఈనెల 5 6 తేదీల్లో నెల్లూరు జిల్లాలో తీరం దాటి అవకాశం.**

**- కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు.**

**- నేటి నుంచి అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు.**



**విడవలూరు మేజర్ న్యూస్.**నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండం గా మారి మీచౌంగ్ తుఫానుగా మారింది ఇది రానున్న రెండు మూడు రోజుల్లో తీవ్ర తుఫానుగా మారి ఈనెల 5 6 తేదీలలో నెల్లూరు జిల్లాలో తీరం దాటి అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది జిల్లాలో ఉన్న తొమ్మిది తీర ప్రాంత మండలాలతోపాటు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు ఆదివారం నుంచి అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆస్తి ప్రాణ నష్టం కనిష్ట స్థాయికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశాలు ఇచ్చారు ఇందులో భాగంగా జిల్లాలోని తొమ్మిది తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఆయా మండలాల తహసీల్దారులు మత్స్యకారులకు ఆదేశాలను జారీ చేశారు అంతేకాకుండా వారి చేపల వేటకు వినియోగించే బోట్లు వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకొని రక్షించుకోవాలని కోరారు అంతేకాకుండా తుఫాను ప్రభావం ఎక్కువ ఉన్న తీరప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలకు ప్రజలను కూడా తరలించి వారికి అన్ని వసతులు అందించేందుకు కేంద్రాలను గుర్తించి సిద్ధం చేయాలని ఆదేశించారు.

**కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు.**

తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రాలలో ఇప్పటికే కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశారు అలాగే మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో కూడా అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు ముఖ్యంగా 5 6 తేదీల్లో నెల్లూరు జిల్లాలో తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు ఈచటంతో పాటు తీరప్రాంతాల్లో అలలు ఉధృతి ఎక్కువగా ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని లోతట్టు ప్రాంతాలు తీరప్రాంత ప్రజలు అధికారులు గుర్తించిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు ఆ సమయంలో ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకులు కూడా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వివిధ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు రావడంతో తుఫాన్ పై మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు సమీక్ష సమావేశాలు నిర్వహించి అప్రమత్తం చేశారు తుఫాను ప్రభావంతో తీర ప్రాంతంలోని సముద్రం అలల తాకిడికి గురవుతుంది ఇప్పటికే సముద్రం ఆయా తీర ప్రాంతాలలో దాదాపు 30 నుంచి 50 మీటర్ల ముందుకు స్వచ్ఛ కు రావడంతో పాటు అలలు మూడు మీటర్ల మీద ఎగసిపడుతున్నాయి. దీంతోపాటు ఆదివారం సాయంత్రం నుంచి జిల్లాలో భారీ వర్షం సూచన ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు

## రైతులు తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వింజమూరు మేజర్ న్యూస్** ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల రానున్న రెండు మూడు రోజుల్లో ఒక మోస్టర్ నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఏవో శివ నాగప్రసాద్ తెలిపారు ఈ వర్షాల వల్ల మినిమం సెనగ మిర్చి మొక్కజొన్న పంట పొలాలలో ఎక్కువ మీరు నిలిచి ఉన్నప్పుడు ఆ నీటిని వెంటనే బయటికి పంపాలని అందుకు అవసరమైన చేలగట్లకు అవసరమైనన్ని వెడల్పుగా గండ్లను తీసి వేగవంతంగా నీటిని బయటకు పంపాలన్నారు రానున్న మూడు నాలుగు రోజులపాటు రైతులు అప్రమత్తంగా ఉండే అధిక వర్షాల నుండి పంటలను రక్షించుకోవాలని తెలిపారు కోతకు వచ్చిన పంటను వర్షం తగ్గిన తర్వాత కోయాలన్నారు అదేవిధంగా కోసిన పంటను ప్లాస్టిక్ పట్టాలతో పూర్తిగా కప్పి వేయాలన్నారు వరి నాట్లు వేయదలుచుకున్న రైతులు నారుమళ్ళనుండే అధిక నీటిని బయటకు పంపాలన్నారు నేరుగా విత్తితే వరి డ్రమ్ సీడర్ తో విత్తెవరి కొంతకాలం ఆపాలన్నారు వానలు తగ్గిన తర్వాత పంట వడలి పోకుండా ఉండేందుకు పొటాషియం నైట్రేట్ ఒక కేజీ లేదా యూరియా 2 కేజీలు ఎకరాకు పిచికారి చేయాలన్నారు కాండం కుళ్ళు వేరు కుళ్ళు నివారణకు మూడు గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ ను ఒక లీటర్ నీటి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు

## రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**ఉదయగిరిమేజర్ న్యూస్.**బంగాళా ఖాతం లో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా ఈనెల 3నుండి. 5వతేది వరకు ఉరుములతో కూడినఅతి భారీ వర్షాలు పడే అవకాశం వుందని మండలం. లోని రైతులు అప్రమత్తంగా వుండాలని మండల వ్యవసాయాధికారి అంజనే యులు నాయక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పంటల సాగు చేసిన రైతులు ఆర్బీకేల్లో ని వ్యసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి సలహాలు పొందవచ్చు న్నారు. వరినాట్లు, నార్లు విషయంలో రైతులు వర్షరాలు తగ్గే వరకు ఆగాలన్నారు. ఓదశలో వున్న వరి పొలంలో తగిన మోతాదులో మాత్రమే నీరు నిల్వ పంచుకోవాలన్నారు. ఎరువులు, పురుగుమందులు వర్షం తగ్గేవరకు వేయకుడదన్నారు. పంట కోత దశలోవున్న రైతులు కంబైన్డ్ హార్వేస్టర్ ద్వారా కోసి తడపకుండా జాగ్రత్తలు చేసుకోవాలన్నారు. తడిసిన దాన్యం మెలకలు రాకుండా ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలన్నారు.

### తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు



**వింజమూరు మేజర్ న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడినమిచౌన్గ్ తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మండల స్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాసిల్దార్ ఎంపీడీవో చొప్ప రవీంద్రబాబు ఎం రవీంద్రబాబు తెలిపారు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం తీవ్రతరంగా ఉందని వాతావరణ శాఖ తెలియజేయడంతో జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు తుఫాన్ తీవ్రతను బట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి పరిస్థితుల్లో పొలాలకు వెళ్ళిన వారు కూడా ఇళ్లకు చేరుకొని ఇంటిలోనే ఉండాలని తెలిపారు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారు సురక్షిత ప్రదేశాలకు చేరుకోవాలని వారు సూచించారు వాటిని తీర్చేందుకు సంబంధిత సంస్థలకు ఆదేశాలు ఇచ్చామని వారు వెంటనే ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు మండల స్థాయి అధికారులు తమ కార్యాలయాల్లోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఎలాంటి ప్రాణఆస్తి నష్టాలు కలవకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉన్నారని వారు తెలిపారు కావున ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తుఫాన్ దృష్ట్యా రెండు మూడు రోజులకు అవసరమైన నిత్యవసర సరుకులను కూరగాయలను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఉన్నారు

### కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలంలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024లో భాగంగా అక్టోబర్ 27వ తేదీన జిల్లా పాలనాధికారి ముసాయిదా జాబితాను విడుదల చేశారన్నారు 9వ తేదీ వరకు ఓటు నమోదు చేర్పులు మార్పులు బదిలీలు తొలగింపులు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని తెలిపారు మండలంలోని 44 బూతులలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించారు అందులో భాగంగా బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ లో బిఎల్వోల పర్యవేక్షణలో దరఖాస్తు ఫారాలను స్వీకరించారు ఫారం 6 7 8 దరఖాస్తు చేసుకునేందుకు అన్ని పోలింగ్ బూతులలో సిద్ధంగా ఉంటారన్నారు 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఇలా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న రమాదేవి హజరత్ తదితరులు ఉన్నారు

# తుఫాను పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**వాకాడు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో మిచౌ%శీ%గ్ తుఫాన్ ప్రభావం ఉన్న కారణంగా ముందస్తు చర్యలు తీసుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని శనివారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి వీడియో కాన్ఫరెన్స్లో తెలియజేశారు.తుఫాను ముంచుకొస్తున్న సందర్భంగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఆ ఆయా ప్రాంతాలలో ప్రజలకు కావలసినటువంటి నిత్య అవసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అదేవిధంగా వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.మండల స్థాయి హెడ్ క్వార్టర్లో అధికారులు ఉండాలన్నారు, సైక్లోన్ ప్రభావం వల్ల ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో పూర్తి సమాచారంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. సైక్లోన్ కారణం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందన్నారు.ఈ వీడియో



కాన్ఫరెన్స్లో తాసిల్దార్ ఎస్ వి నరసింహారావు,ఎంపీడీవో గోపీనాథ్,వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావు,టిఆర్ఎస్ కిరణ్, సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, వైద్య అధికారులు రామకృష్ణ, మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం..రైతుల పాలిట శాపం

**కోవూరు మేజర్ న్యూస్.**ప్రభుత్వ వైఫల్యం కారణంగా రబి వరి సాగులో రైతులకు శాపంగా మారిందని కోవూరు టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆరోపించారు. సందర్భంగా కోవూరు లో శనివారం ఆయన పర్యటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోర్లపల్లి కాలువ తవ్వకపోవడంతో భారీ వర్షాల కారణంగా మూడు వేల ఎకరాలు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. కోవూరు చెర్లోపాలెం నుండి పోర్లపల్లి మలిదేవి వరకు వెళ్ళే డ్రైన్ సంవత్సరం కాలంగా తొవ్వకపోవడంతో పూడిక,గుర్రపు డెక్కల మయం అయిపోయింది అని పులగ నీళ్ళు పోయే అవకాశం లేకుండా ఉంది అని ఈ కాలువ మీద ఆధారపడిన మూడువేల యకరాల నాట్లు నీట మునుగుతున్నాయి అని తెలిపారు.ఇప్పటికే కొంత మంది నాట్లు పాచిపోతే రెండోసారి కూడా వేయడం జరిగింది అని అవి కూడా మునిగిపోయాయి అని వేల రూపాయల నష్టం జరిగింది అని తెలిపారు. కేవలం ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యం కలిసి రైతుల పాలిట శాపం గా మారింది అని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కాలువలు తొవ్వాలని లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయం ముట్టడిస్తామని



హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,అత్తిపలి శివారెడ్డి,శ్యామ్ రెడ్డి,చేరుకురు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీఓ

**తడ మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ మిచ్చాంగ్ తుఫాను కారణంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని తడ తాసిల్దార్ జయ జయ రావు , ఏఎస్ఐ రాఘవులు తడ మండల పరిధిలోని అన్ని జాలర్ల కుప్పలలో జాలర్లకు ముందస్తు సూచనలు జాగ్రత్తలను తెలియజేశారు. తుఫాను ప్రభావంతో ఈదురు గాలులు భారీ వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్ళవద్దని ఎవరైనా మత్స్యకారులు వేటకు వెళ్ళుంటే తిరుగు ప్రయాణం కావాలని కోరారు తుఫాను ను ఎదుర్కొనేందుకు ప్రతి గ్రామంలో వీఆర్వోలు సెక్రటరీలు , గ్రామ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు తడ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులందరూ అందుబాటులో ఉంటారని గ్రామస్తులకు తెలియజేశారు. ఏదైనా అత్యవసరం అయితే అధికారులు అందుబాటులో ఉంటారని గ్రామస్తులకు తెలిపారు ఈ సందర్భంగా పులికాట్ సరస్సు ఒడ్డునున్న అన్ని జాలర్ల కుప్పాలకు వెళ్లి గ్రామ పెద్దలతో చర్చించి తుఫాను ఎదుర్కొనే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు



# సహకార సంఘం అధ్యక్షుడిగా గోరంట్ల తిరుపాలు

**సీతారామపురం మేజర్ న్యూస్** మారం రెడ్డిపల్లి సహకార సంఘం అధ్యక్షునిగా సింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోరంట్ల తిరుపాలు శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు. మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చింతమరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాజీ సహకార సంఘం చైర్మన్ పాణ్యం రమణయ్య ఇరువురు నూతన అధ్యక్షులు గోరంట్ల తిరుపాలకు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా గోరంట్ల తిరుపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు సహకార సంఘం అధ్యక్షునిగా నియమించిన ఉదయగిరి వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి రైతులను అన్ని విధాలుగా ముందుకు తీసుకుని పోతానని తెలిపారు. రైతే రాజు అన్న సత్యాన్ని నిజం చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేసిఎస్ అధ్యక్షులు బాలినేని మాబయ్య, పాణ్యం చంద్రమౌళి, సహకార సంఘం డైరెక్టర్ చలసాని రమణయ్య, సింగారెడ్డి పల్లి సచివాలయం అధ్యక్షులు పి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### తాసిల్దార్ శివరామ సుబ్బయ్య



**ఓజిలి సూర్య మేజర్ న్యూస్.**బంగాళా ఖాతం లో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా ఈనెల 3నుండి. 5వతేది వరకు ఉరుములతో కూడినటి భారీ వర్షాలు పడే అవకాశం వుందని మండలం లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మండల తాసిల్దార్ శివరామ సుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందుగానే ఇంటికి కావలసిన సరుకులను సమకూర్చుకోవాలని అవసరమైతే తప్ప ఇల్లల్లో నుంచి బయటకు రాకూడదని తెలిపారు గర్భిణీ స్త్రీలు ఉన్న యెడల వారికి ఎటువంటి అవసరం వచ్చిన 108 కాల్ చేసి హాస్పిటల్ కు తీసుకు వెళ్లాలని ఆయన తెలిపారు

### విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం



**ఉదయగిరి మేజర్ న్యూస్**మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఎమ్మార్ ఆర్ ట్రస్ట్ లక్ష్యమని వ్యవస్థాపకులు ఎం రమేష్ రెడ్డి పేర్కొన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గంలోని సీతారాంపురం జలదంకి మండలాల్లో రెండు ఉచిత ట్యూషన్ పాయింట్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారు ఉదయగిరిలోని పాత క్రి సెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం నుంచి 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యూషన్ పాయింట్ను ప్రారంభించి బుధవారం నుంచి తరగతులు నిర్వహిస్తామన్నారు నియోజకవర్గంలోని పలు మండలాల్లో 30 వరకు ఉచిత ట్యూషన్ పాయింట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు పేద ప్రజలకు విద్య వైద్యం న్యాయం అందించాలన్నదే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమన్నారు పంచాయతీకి ఒక ట్యూషన్ పాయింట్ను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో బస్సు రెడ్డి కృష్ణారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### తాళ్లూరు కి బస్సు నడపాలిలని బై టాయించిన మహిళ .



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం బిట్రగుంట దగ్గర ఉన్న తార్లు తాళ్లూరు ప్రాంతానికి బస్సు లేదని బస్సు నడపాలని ఒక మహిళ స్థానిక కావలి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో కావలి నెల్లూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ముందు బైఠాయించారు ప్రయాణికులు ఎంత చెప్పునప్పటికీ వినిపించుకోకుండా డిపో మేనేజర్ రావాలి బస్సు వెయ్యాలి అనే పంతంతో మహిళ బస్సుకు అడ్డంగా కూర్చుండగా అక్కడ ప్రయాణికులు భూమి కోరడం ఇంతలో ఒకటో పట్టణ పోలీసులకి ఫిర్యాదు చేయగా ఎస్సై అంబేద్కర్ సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ సమస్యను పరిష్కరించారు. ఎప్పటినుంచో ప్రయాణికులు తుఫాన్ కారణంగా తమ ప్రదేశాలకు త్వరగా వెళ్లాలని ఎదురుచూస్తున్నారు ఈ సమస్యను త్వరగా పరిష్కరించిన ఎస్సై అంబేద్కర్ కు అక్కడ ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# తుఫాను తీవ్రత పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



-పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా వుండాలి.

-అధికారులు సెలవుల్లో వుంటే వెంటనే విధుల్లోకి చేరాలి

-సముద్రంలో చేపల వేటకు వెళ్ళరాదు

-జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మిచింగ్ తుఫాన్ చెన్నై – నెల్లూరు మధ్య తీరందాటే అవకాశం వుందని పడమట దిశగా మారితే ప్రభావం జిల్లాపై అధికంగా ఉంటుందని, పునరావాస ఏర్పాట్లు సిద్దంచేయాలని ప్రభుత్వ అధికారులు , సిబ్బంది సెలవుల్లో వుంటే వెంటనే విదుల్లోచేరి అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో , డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి తుఫాన్ ప్రభావంపై జిల్లాలో అధికారులు చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, జెసి డి కె బాలాజీ హాలు సూచనలు చేసారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిచాంగ్హాతుఫాన్ ప్రభావం ఈ నెల 3,4,5 జిల్లాలో ప్రభావం వుందని, ఇప్పటికే జిల్లా లో వర్షాలు పడుతున్నాయన్నారు. హాతుఫాన్ హావల్ల మరింత ప్రభావం ఉంటుందని అప్రమత్తంగాహా వుండాలని అన్నారు. అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24 గంటలు అందుబాటులో వుండాలి అన్నారు. డివిజన్ స్థాయి లో ఆర్డిఓ లు , డి ఎస్ పి లు తమపరిధిలో ఎలాంటి మానవ , పశు సంపద నష్టం జరగకుండా ప్రణాలికలు , హెచ్చరికలు జారీచేయాలని డివిజన్, మండల స్థాయ్లి కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు కావాలని ఇప్పటికే తెలిపామని అన్నారు. హాప్రభావిత ప్రాంతాలు ఈ రోజే హార్యటించి అవసరమున్న చోట చేపట్టాల్సిన పునరావాస కేంద్రాలు , లోతట్టు ప్రాంతాల వారిని గుర్తించి అప్రమత్తం చేయాలని అన్నారు. పునరావాస కేంద్రాలల్లో అన్నివసతులు వుండేలా చూడాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దారులు ఎస్.హెచ్ .ఓ.లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రో ల్ బంకు లో డీజల్, పెట్రోల్ అత్వసర పరిస్థిల్లో స్టాక్ ఉండేలా చూడాలని, గ్యాస్ సిలిండర్లు అందుబాటులో వుండాలని అన్నారు. హ్రామాల్లో , పట్టణాల్లో డి పి ఓ, మునిసిపల్ శాఖలు నేడే మురికి కాలువలు పూర్తి స్థాయిలో శుబ్రపరచాలి, నీటిపారుదల శాఖ త్రాగునీటి ట్యాంకుల శుభ్రపరిచి నిరంతరం నీటిని నింపేలా , త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రహదారులకు సంబంధించి పంచాయితీ రాజ్ , ఆర్ హాఅండ్ బి శాఖలు , ఇరిగేషన్ శాఖ ఇప్పటికే జిల్లాలో వర్షాలు పడుతున్నాయి చెరువులు, వాగులు, వంకల వద్ద సిబ్బంది నియమించి పర్యవేక్షించాలి అన్నారు. పశుసవర్తక శాఖ ఫీడ్ , పాడర్ , మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్ సిలు, సిహెచ్ సి లు 24 గంటలు అందుబాటులో వుండాలి అన్నారు. పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు కావాలని అన్నారు. విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా చూడాలని ఇబ్బందులు తలెత్తే వెంటనే పునరుద్ధరణ జరగాలని అన్నారు. చేపలవేట కు వెల్లినవారిని నిన్ననే తిరిగి రమ్మన్నాం, వచ్చారు అంటున్నారు మరోసారి మత్స్యశాఖ పరిశీలించాలి అన్నారు. జేసి బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రేషన్ పంపిణీ ఎం.డి.యు.లు రెండురోజుల్లో పూర్తీ చేసేవిధంగా కొద్ది సమయం ఎక్కువగా కేటాయించి పంపిణీ చేయాలన్నారు. తుఫాన్ ప్రభావంతో రేషన్ అందలేదని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసరమైతే 08772236007 కంట్రోల్ సెంటర్ కు. ఫోన్ చేయవచ్చునని తెలిపారు.ఈ సమీక్షలో హాడి ఆర్ ఓ పెంచల కిషోర్ , జిల్లా అధికారులు, డివిజన్హాస్థాయి మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండండి-ఎంపీ ఆదాల

అధికార యంత్రాంగం అంతా ప్రజలకు అందుబాటులో

ఉంటూ సహాయ చర్యలు

ముమ్మరం చేయండి - ఎంపీ ఆదాల

అధికారులకు, రూరల్ నాయకులకు ఎంపీ ఆదాల సూచన

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......**నెల్లూరు కు దూసుకు వస్తున్న మిచౌంగ్ తుఫాన్ ప్రభావం కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నెల్లూరు పార్లమెంట్, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ప్రజలు ఏ ప్రాంతంలోనైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే వెంటనే అధికారులకు, ఆయా ప్రాంతాల్లోని వైఎస్ఆర్సీపీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని



ఎంపీ ఆదాల కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్ డివిజన్లలో, రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలను ఆలస్యం లేకుండా చేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలను వెంటనే గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించడం, లేదా అక్కడ ఎటువంటి సహాయ సహకారాలు అవసరమవుతాయో వెంటనే అందించాలని అందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు పార్టీ నాయకులు, జిల్లా అధికారులు యంత్రాంగం తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏ చిన్నపాటి కష్టం రాకుండా ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని ఎంపీ ఆదాల ఆదేశించారు.



# కావలి డిఎస్పి ని కలిసిన ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి డిఎస్పి ఎం వెంకటరమణ ని శనివారం కావలి మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి పార్టీ రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ని అందించారు. అనంతరం డిఎస్పి తో మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో కొన్ని సమస్యల మీద చర్చించారు. డి.ఎస్.పి సానుకూలంగా స్పందించారు.

## ఎంపీ ఆదాలకు పవిత్రోత్సవముల తీర్థ ప్రసాదాలు, పవిత్రాలు అందజేత.....



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ మండలంలోని వేదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పవిత్రోత్సవముల సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు, పవిత్రాలను అందించారు. శనివారం సాయంత్రం ఎంపీ ఆదాల కార్యాలయంలో వేదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి గిరికృష్ణ దేవస్థానం ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, పవిత్రాలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కి అందించారు. దేవస్థానం అర్చకులు వేద మంత్రోచరణలతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్వామివారి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి వేదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పవిత్రోత్సవాల తీర్థ ప్రసాదాలు, పవిత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, వేలూరు శివ సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తం

-విద్యుత్ ఎస్ఈ విజయన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎప్పటికప్పుడు విద్యుత్తు సరాఫరాపై పర్యవేక్షణ జరుగుతుందని ఎస్ఈ విజయన్ పేర్కొన్నారు. శనివారం విద్యుత్ భవన్ లో సూపరిండెంటింగ్ ఇంజనీర్ వి. విజయన్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు ఆదేశానుసారం జిల్లాలోని 7 విద్యుత్ డివిజన్ లలో 7 కంట్రోల్ రూమ్స్, ఏడుగురు నోడల్ ఆఫీసర్స్ నియమించామని ఎస్.ఈ. తెలిపారు. ఈ 7 కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పనిచేస్తాయని ప్రతి కంట్రోల్ రూమ్ లో ఇద్దరు జూనియర్ ఇంజనీర్స్ ఉంటారని తెలిపారు. నోడల్ ఆఫీసర్స్ వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్స్ లో ఉండి ఈ మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. నాయుడుపేట డివిజన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7382623178 మరియు నోడల్ ఆఫీసర్ కె.రాఘవేంద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం%డ%పి–1, గూడూరు డివిజన్ నెం. 7901036852 , నోడల్ ఆఫీసర్ పి.సుధాకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఈ– 2, నెల్లూరు రూరల్ డివిజన్ నెం. 8919987020 నోడల్ ఆఫీసర్ గా బద్దెపూడి జగదీష్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఈ–1, నెల్లూరు టౌన్ డివిజన్ నెం. 9440817470 , నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ కోవూరు డివిజన్ నెం. 9440817471, నోడల్ ఆఫీసర్ గా నెల్లూరు మధు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ట్రాన్స్ఫార్మర్స్), కావలి డివిజన్ నెం. 7901056437 , నోడల్ ఆఫీసర్ కె. పరంధామయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం%డ%పి–1, ఆత్మకూరు డివిజన్ నెం. 7901056806 నోడల్ ఆఫీసర్ బి.జనార్ధన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు వారిని నియమించడం జరిగింది. ఈ నోడల్ ఆఫీసర్స్ శనివారం నుండే వారికి కేటాయించిన డివిజన్స్ లో వారు ఉంటారని తెలిపారు. అలాగే తడిచేతులతో ఈ తుఫాన్ వల్ల ఏదైనా విద్యుత్ సమస్య వస్తే వెంటనే మీ లైన్ మెన్ కు కానీ, ఏ.ఈ. కి కానీ, లేదా కంట్రోల్ రూమ్ కు కానీ ఫోన్ చేసి తెలపాలని సూచించారు